# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-1 25, డిసెంబరు, 2014

ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావును ఆమెరికాలోని తానా ప్రతినిధులు గురువారం క్యాంపు కార్యాలయంలో కలిసారు. వచ్చే ఏడాది జూలైలో డెట్రాయిట్‌లో జరిగే తానా మహాసభలకు ఆహ్వానించారు. ఆమెరికాలోని తెలుగువారి భద్రతకు, సమస్యల పరిష్కారానికి, సాంస్కృతిక వికాసానికి తానా చేస్తున్న కృషిని వివరించారు. తెలంగాణ ప్రాంతంలో విద్యాలయాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని చెప్పారు.

రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, టిఆర్ఎస్ నాయకుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరుల సమక్షంలో వారు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వారికి వివరించారు. తానా అధ్యక్షుడు మోహన్ నన్నపనేని, జంపాల చౌదరి, మధు టాటా, తోటకూర ప్రసాద్, సతీష్, నరేన్ కొలాటి, తదితరులు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

---

సిపిఆర్ఓ టు సిఎం